

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 10-05-2022 సంపుటి : 03 సంచిక : 234 పేజీలు : 4 వెల : రూ 3-00


# రాష్ట్రంలో గుంతలులేని రోడ్లు కనిపించాలి: సీఎం జగన్



అమరావతి: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష చేపట్టారు. మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్ శర్మ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ శాఖ పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన సీఎం.. అధికారులు ఇచ్చిన నివేదికలు, ఇతర సమాచారం మేరకు పలు కీలక సూచనలు చేశారు.

ప్రతి నియోజకవర్గంలో ఎంఐజీ లేఅవుట్లు:ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఒక ఎంఐజీ లే అవుట్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం వైఎస్ జగన్.. ఆ లే అవుట్స్ ఆదర్శనీయంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇంకా.. లే అవుట్స్ నియమాలు, నిబంధనలు, ప్రమాణాలన్నీ కూడా తప్పనిసరిగా పాటించాలి. లే అవుట్స్ చూసి ఇతరులు స్ఫూర్తిని పొందాలి. న్యాయవివాదాలు, ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా క్లియర్ టైటిల్స్ వినియోగదారులకు ఉండాలి. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ (ఎంఐజీ లేఅవుట్స్) కోసం ఇప్పటివరకూ 82 అర్బన్ నియోజకవర్గాల్లో సుమారు 6791 ఎకరాల గుర్తింపు. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడప, కర్నూలు, శ్రీ సత్యసాయి, తిరుపతిలో.. 864.29 ఎకరాల్లో లే అవుట్ పనులు.. మే చివరినాటికి సిద్ధం చేస్తామని వెల్లడించిన అధికారులు.

క్లీన్ ఆంధ్రప్రదేశ్ : తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకర వ్యర్థాలు అంటే ఏంటి? అనే విషమయంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి. ఏ కలర్ డబ్బాలో ఏ చెత్త వేయాలి అనే విషయంపై కరపత్రాలను ప్రతి ఇంటికీ పంచాలి. ఇప్పటికే 1.12 కోట్ల చెత్త డబ్బాలను పంపిణీచేశామని అధికారులు వివరించారు. మరో 8 లక్షల చెత్త డబ్బాలను మే 22 నాటికల్లా పంపిణీ చేస్తామన్నారు. 2,426 ఆటోలు ఇప్పటికే క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో నిమగ్నమయ్యాయి. మిగిలినవి ఈనెలాఖరు నాటికి అందుబాటులోకి వస్తాయన్న అధికారులు. 1,123 ఈ?ఆటోలు కూడా జూన్ నాటికి అందుబాటులోకి వస్తాయి. గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు డిసెంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణ.

ప్రతి ఇంటికీ ప్రతిరోజూ తాగునీరు: ప్రతిరోజూ ప్రతి ఇంటికీ తాగునీరు అందాలి. దీనిపై సమగ్ర పర్యవేక్షణ, పరిశీలన ఉండాలి. ఇది జరుగుతోందా? లేదా? అన్నదానిపై ఎప్పటికప్పుడు సమాచారం రావాలి. తద్వారా దీనివల్ల వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

టిడ్కో ఇళ్లపై సమీక్ష: గత ప్రభుత్వం రోడ్లు, తాగునీరు, మురుగునీటి శుద్ధిలాంటి లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్లు ప్లాన్ చేశారు. కానీ, ఈ ప్రభుత్వం వాటిపై దృష్టి పెట్టింది. పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, తాగునీటికోసం వాటర్ ట్యాంకులు, మురుగునీటి శుద్ధి సదుపాయాలను ఏర్పాటు చేస్తోంది. మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు. టిడ్కో ఇళ్ల మీద సుమారుగా.. రూ.5, 500 కోట్లు ఈ మూడేళ్లలో ఖర్చుచేసింది ప్రభుత్వం.

రోడ్లపై దృష్టి: కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో రోడ్లపై దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు.

ఎక్కడ చూసినా గుంతలులేని రోడ్లు కనిపించాలి. నాడు ? నేడు కింద బాగు చేసిన రోడ్లను హైలెట్ చేయాలి. జూన్‌నాటికి రోడ్ల పనులు పూర్తిచేస్తామని అధికారులు.. సీఎం జగన్‌కు వివరణ ఇచ్చారు.

అమరావతి ప్రాంతంలో పనులపై సీఎం సమీక్ష: కరకట్ట రోడ్డు విస్తరణ పనులు వేగవంతం అయ్యాయని అధికారులు సమీక్షలో పేర్కొన్నారు.

# మీతో చేయికలిపేందుకు ఎవరూ సిద్ధంగా లేరు... వైసీపీపై సోమిరెడ్డి వ్యాఖ్యలు

అమరావతి: పొత్తుల విషయంలో వైసీపీ నేతల స్పందనపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. "అవినీతి, అరాచకాల కంపుకొట్టే మీ పక్కన నిలబడేందుకు ఏ రాజకీయ పార్టీ ఇష్టపడదు. మీరు ఎవరితోనూ పొత్తుపెట్టుకోకపోవడం కాదు... మీతో చేయికలపడానికే ఎవరూ సిద్ధంగా లేరు. గోదాట్లో కొట్టుకుపోతున్న గ్రామసింహం తోక ఎవ్వరూ పట్టుకోరనే నిజాన్ని కప్పిపెట్టి సింహం లాగ ఒంటరిగా వస్తామని గొప్పలు చెప్పుకోవడం చూసి జనం నవ్విపోతారు" అంటూ సోమిరెడ్డి ట్వీట్ చేశారు.



# 'నేనేమి చంద్రబాబులా చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకోలేదు'

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

అమరావతి: తాను శెట్టిబలిజ సామాజిక వర్గాన్ని అవమానించానని దుష్ప్రచారం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. కుడుపూడి చిట్టబ్బాయి కుటుంబానికి అండగా నిలిచినందుకే వైవీ సుబ్బారెడ్డి కాళ్లకి నమస్కరించానని తెలిపారు."కుడుపూడి చిట్టబ్బాయి వైఎస్ జగన్ వెంట నడిచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశారు. చిట్టబ్బాయికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని సీఎం జగన్ భావించారు. ఆ కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవించింది. శెట్టిబలిజ వర్గానికి సీఎం జగన్ ప్రత్యేక కార్పొరేషన్ ఇచ్చారు. శెట్టిబలిజ వర్గానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్‌కి రాజ్యసభ అవకాశం ఇచ్చారని" మంత్రి వేణు అన్నారు."నేనేమి చంద్రబాబులా చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకోలేదు. నేను జాతిని అవమానించానని ఈనాడు, ఏబీఎన్, టివి 5 తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కుడుపూడి చిట్టబ్బాయి కుటుంబానికి అండగా నిలిచినందుకే వైవీ సుబ్బారెడ్డి కాళ్లకి నమస్కరించాను. చంద్రబాబు శెట్టిబలిజలకు రెండు సీట్లు ఇమ్మంటే అవమానించారు. చంద్రబాబు గతంలో శెట్టిబలిజలను ఎంతగా అవమానించారో తెలియదా?. నాకు జాతిని అమ్ముకోవాల్సిన కర్మ పట్టలేదు. 14 ఏళ్లలో చంద్రబాబు ఒక్క శెట్టిబలిజకైనా మంత్రి పదవి ఇచ్చాడా..? చైతన్యవంతులైన శెట్టిబలిజలు చంద్రబాబు ట్రాప్‌లో పడరని" మంత్రి వేణు అన్నారు.

# పొత్తుల చుట్టూ తిరుగుతోన్న ఏపీ రాజకీయం



అమరావతి మే 9 ఏపీ రాజకీయం ఓ కీలక మలుపు తిరిగింది. ఇన్ని రోజుల పాటు విమర్శల చుట్టూ తిరిగిన రాజకీయం.. ఇప్పుడు పొత్తుల చుట్టూ తిరుగుతోంది. ఎప్పుడు ఎన్నికలు వస్తాయో.. ఎవ్వరికీ తెలియదు కానీ.. పొత్తుల గురించి మాత్రం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అన్ని పక్షాలూ తమ అభిప్రాయాలను చెప్పేస్తున్నాయి. అయితే ఇవే ఫైనల్ అభిప్రాయాలని మాత్రం చెప్పలేం.టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మొదట ఈ పొత్తుల ప్రస్తావన తీసుకొచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందరూ కలవాల్సి వుందని, అందుకు టీడీపీ నాయకత్వం వహిస్తుందని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా త్యాగాలకు కూడా సిద్ధమేనంటూ నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలతో పొత్తుల పర్వం ఏపీలో ప్రారంభమైంది. అయితే.. టీడీపీ అధినేత చంద్రబాబు ఆ మాటలు మాట్లాడగానే.. అటు అధికార పక్షమైన వైసీపీ నుంచి, ప్రతిపక్షాలైన బీజేపీ, జనసేన నుంచి ఝలక్‌లే వచ్చాయి కానీ.. ఎవ్వరూ సానుకూలంగా స్పందించలేదు.ఇదే ఛాన్స్ అనుకొని, వైసీపీ చంద్రబాబుపై తీవ్రంగా విమర్శలు చేసింది. వచ్చే ఎన్నికల్లో గెలుపుపై టీడీపీకి విశ్వాసం లేదని, అందుకే ఇప్పుడే పొత్తుల ప్రస్తావన తీసుకొస్తున్నారని విమర్శించింది. చంద్రబాబు ఒక్కరే వచ్చినా, అందర్నీ కలుపుకొని వచ్చినా, మళ్లీ వైసీపీయే గెలుస్తుందని, చంద్రబాబుకు మళ్లీ ఓటమి ఖాయమని మంత్రులు తెగేసి చెప్పారు.అసలు ప్రతిపక్షాలన్నీ కూడబలుక్కొని వచ్చినా, చంద్రబాబు ఒక్కరే వచ్చినా, తాము మాత్రం మళ్లీ గెలుస్తామని, గెలిచే సీట్ల సంఖ్యలో కూడా ఎలాంటి తేడా వుండదని వైసీపీ ఎంపీ విజయ సాయి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మాదంతా సోలో ఫైట్ అని ప్రకటించారు. మరో 25 సంవత్సరాల పాటు ఏపీకి జగనే సీఎం అని ప్రకటించారు.**మీతో పొత్తు వద్దు? తెగేసి చెప్పిన బీజేపీ** : తాము త్యాగాలకు సిద్ధమంటూ చంద్రబాబు ప్రకటించడంపై ఏపీ బీజేపీ ఘాటు వ్యాఖ్యలే చేసింది. మీ త్యాగాలను చాలా సార్లు గమనించామని, మీకో దండమని ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు రివర్స్ కౌంటర్ ఇచ్చారు. ఇక ఆ త్యాగాలను గమనించడానికి ఏపీ బీజేపీ ఏమాత్రం సంసిద్ధంగా లేదని సోము వీర్రాజు తేల్చి చెప్పారు. త్యాగధనులు ఈ వ్యాఖ్యలను గుర్తుంచుకోవాలని చంద్రబాబుకు చురకలంటించారు. **చంద్రబాబుతో పొత్తు పై.. మాటే దాటేసిన పవన్ కల్యాణ్** : టీడీపీ జనసేన మధ్య పొత్తు వుంటుందని ఏపీలో తెగ ప్రచారం నడుస్తోంది. పవన్ టీడీపీ దత్తపుత్రుడు అంటూ అధికార వైసీపీ ఇప్పటికీ దుమ్మెత్తి పోస్తోంది. అయితే.. చంద్రబాబుతో పొత్తు వుంటుందా? అని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌ను అడిగితే.. మాట దాటేశారు. సూటి సమాధానం అస్సలు ఇవ్వలేదు. అభివృద్ధి కోసం కచ్చితంగా ఓ బలమైన ఆలోచనతో ముందుకు తీసుకెళ్తాం అని చెప్పారు కానీ.. ఎక్కడా నేరుగా సమాధానం మాత్రం చెప్పలేదు.

## 'షాహీన్ బాగ్' కూల్చివేతలపై స్టే పిటిషన్‌ను
# తిరస్కరించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: షాహీన్ బాగ్ కూల్చివేతలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన అత్యవసర పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కూల్చివేత అంశంపై తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతేకాదు ఈ వ్యవహారాన్ని ఢిల్లీ హైకోర్టులోనే తేల్చుకోవడం మేలని పిటిషనర్లకు సూచించింది.

ఇదిలా ఉండగా.. సోమవారం ఉదయం దక్షిణ ఢిల్లీ మున్సిపల్ అధికారులు షాహీన్ బాగ్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత కోసం బుల్డోజర్లతో చేరుకున్నారు. పెద్ద ఎత్తున్న చేరుకున్న స్థానికులు అధికారుల్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కొందరు మహిళలు బుల్డోజర్‌కు అడ్డుగా వెళ్లడంతో.. అధికారులు కూల్చివేతలకు పాల్పడకుం డానే వెనుదిగారని సమాచారం. ఇక ఈ కూల్చివేతపై స్టే ఇవ్వాలంటూ సీపీఎం, సుప్రీం కోర్టులో ఒక పిటిషన్ వేసింది. అయితే.. పిటిషన్‌ను బాధితులు కాకుం డా.. ఒక రాజకీయ పార్టీ వేయడమేంటని సుప్రీం కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. రాజకీయాలకు అత్యున్నత న్యాయస్థానాన్ని వేదికగా చేసుకోవద్దని తీవ్రంగా మందలించింది.


## ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకొస్తున్న
# అసని తుఫాన్



విశాఖపట్టణం మే 9 అసని తుఫాన్ ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకొస్తున్నది. ఇప్పటికే తీవ్ర తుఫానుగా మారిన అసని.. పశ్చిమమధ్య బంగాళాఖాతం సమీపానికి చేరుకున్నది. ప్రస్తుతం పోర్ట్‌బ్లెయిర్‌కు వాయవ్య దిశగా 570 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నది. రేపు రాత్రికి ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా తీరం సమీపానికి వచ్చే అవకాశం ఉన్నది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు, ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ వెల్లడించింది.తుఫాను ప్రభావంతో తీరంలో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నదని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. తీరానికి దగ్గరగా వచ్చిన తర్వాత దిశ మార్చుకుని బెంగాల్ వైపు పయణిస్తుందని తెలిపింది.అయితే అసని తుఫాన్ బెంగాల్ వైపు వెళ్లినా.. ఏపీ తీరంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశమున్నదని వాతావరణ శాఖ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం పార్వతీపురం, విశాఖపట్నం, అల్లూరు సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలపై తుఫాన్ ప్రభావం ఉండనుందని అంచనా వేస్తున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# రష్యా గెలవొద్దు.. జీ7 దేశాల తీర్మానం

మాస్కో: ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా గెలవకూడదని తాజాగా జీ7 దేశాలు సంయుక్త ప్రకటన రిలీజ్ చేశాయి. జీ7 గ్రూపులో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, అమెరికా దేశాలు ఉన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన సైనిక చర్యను జీ7 దేశాలు ఖండించాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా గెలవద్దు అని ఆ దేశాలు వాగ్దానం చేశాయి. ఉక్రెయిన్‌కు మరింత సైనిక, ఆర్థిక సహకారం అందించాలని ఆ దేశాలు తీర్మానించాయి. ఉక్రెయిన్‌పై పోరులో రష్యా విజయం సాధించకూడదని తామంతా ఒక్కటిగా ఉన్నామని సంయుక్త ప్రకటనలో తెలిపారు. మే 8వ తేదీన ఆ ప్రకటన రిలీజ్ చేశారు. పుతిన్ సిగ్గుమాలిన చర్యకు దిగారని, ఆ దేశ ప్రజల చరిత్రాత్మక త్యాగాలను విస్మరించారని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించారని జీ7 దేశాలు ఆరోపించాయి.మరోవైపు ఇవాళ రష్యాలో విక్టరీ డే వేడుకలు జరుగుతున్నాయి. మాస్కోలో సైనిక పరేడ్ ఆర్గనైజ్ చేశారు. రెడ్ స్క్వేర్‌లో కాసేపటి క్రితం పరేడ్ ప్రారంభమైంది. మర్చింగ్ బ్యాండ్ మ్యూజిక్, రకరకాల యూనిఫామ్ సైనికులతో మాస్కో వెలిగిపోతోంది. పరేడ్‌ను పుతిన్ వీక్షిస్తున్నారు. అయితే ఇవాళ పుతిన్ తన ప్రసంగంలో ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి యుద్ధాన్ని ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు పశ్చిమ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.



# 'పవన్' ఏ పార్టీతో పొత్తులో ఉన్నాడో ప్రజలకైనా చెప్పాలి: పెద్దిరెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప?రతిపక్ష పార్టీల పొత్తులపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్దిరెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ.."2024 ఎన్నికల తర్వాత చంద్రబాబు రాజకీయల నుండి వైదొలగక తప్పదు. చంద్రబాబుకి ప్రజల్లో విశ్వసనీయత లేదు. ఒంటరిగా పోటీ చేస్తే గెలవడని చంద్రబాబుకి తెలుసు.. అందుకే పొత్తులకోసం పాకులాడుతున్నారు.చంద్రబాబుని అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకోమని సూచిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో అభిమానం ఉంది. అందుకే మేము ధైర్యంగా ఒంటరిగా పోటీ చేస్తున్నాం. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోడు దొంగలని అందరికీ తెలుసు. బీజేపీతో పొత్తులో ఉండి టీడీపీతో మరో పొత్తుకు ప్రయత్నిస్తున్నాడు. పవన్ ఏ పార్టీతో పొత్తులో ఉన్నాడో ప్రజలకైనా స్పష్టత ఇవ్వాలి" అని సూచించారు.

# సంపాదకీయం

మంగళవారం 10-05-2022

## ఎలక్ట్రిక్ వాహనాల భవిష్యత్ ఏంటీ

ఎలక్ట్రిక్ వాహనాల పేలుళ్లు వాటి భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేయబోతున్నాయా? ప్రపంచ మోటారు వాహనాల సంపదలో మన వాటా ఒక శాతం. ప్రపంచంలోని రహదారులపైన జరుగుతున్న ప్రమాదాలలో మన దేశం వాటా పదకొండు శాతం. కరోనా మరణాలతో పోటాపోటీగా జనహననానికి కారణమవుతున్న రహదారులు, వాహనాల ప్రపంచంలో ఈ.వి ల పేలుడు సంచలనం కలిగిస్తోంది. రహదారుల నిర్మాణంలో లోపాలు, అనునిత్యం ఘోర ప్రమాదాల రూపంలో ప్రాణాలను బలి తీసుకుంటున్న బ్లాక్ స్పాట్లతో ఈ దేశ రహదారులపై వాహనాలలో ప్రయాణమంటేనే దడ పుడుతున్నది. కోటి ఆశలతో తక్కువ మెయింటెనెన్స్‌తో సదుపాయాలను పొందవచ్చనే విశ్వాసంతో వినియోగదారులు కొనుగోలు చేస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు పేలిపోతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలు, పెరుగుతున్న సుంకాలు, వాల్యూ ఎయిడెడ్ ట్యాక్స్ మూలాన మరింత పెరుగుతున్న చమురు ధరలు, భూతాపాన్ని పెంచుతున్న వాహనాల వాడకంతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు అనివార్యంగా చమురు వాహనాల మీద ఆంక్షలు విధిస్తున్నాయి. దీంతో తక్కువ కాలుష్యాన్ని సృష్టించే సీఎన్‌జీ, విద్యుత్‌తో నడిచే వాహనాలను కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. పెరుగుతున్న నిరుద్యోగిత, తగ్గిపోతున్న ప్రజల ఆదాయ వనరులు, అధిక ధరలతో పెట్రో వాహనాలను మెయింటైన్ చేయలేకపోవడం కూడా కారణాలుగా చెప్పవచ్చు. నాణ్యమైన బ్యాటరీలను తయారు చేసేందుకు భౌగోళికంగా ఉండాల్సిన వాతావరణం, లిథియం, కోబాల్ట్‌లాంటి రసాయనిక పదార్థాల నిల్వలతో కూడిన గనులు మన దేశంలో లేవు. చైనా, బ్రెజిల్, రష్యా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో అవి విస్తారంగా అందుబాటులో ఉన్నాయి. మన దేశ ఆటో మొబైల్-ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ వంద శాతం విదేశీ బ్యాటరీలపై ఆధార పడక తప్పనిసరి పరిస్థితి ఉంది. మితిమీరిన డిమాండ్‌ని క్యాష్ చేసుకునే క్రమంలోనే వాహనాల ఉత్పత్తిదారులు నాణ్యతకు తిలోదకాలిస్తున్నారా? ప్రైవేటీకరణే తన విధానంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వాల వైఖరితో, ఇన్సెంటివ్ పేరుతో సమకూర్చిన 50 వేల కోట్ల రూపాయల ప్రోత్సాహకాల ఫలితంగా పుట్ట గొడుగుల వలె పుట్టుకొస్తున్న చిన్న తరహా పరిశ్రమల యజమానులు లాభాలు ఆర్జించేందుకు నాసిరకపు బ్యాటరీలను ఉపయోగిస్తున్నారని, ఫలితంగా పేలుళ్లు సంభవిస్తున్నాయనే వాదన కూడా ఉంది. ఒకప్పుడు బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ఆటోమొబైల్ కంపెనీల ఏర్పాటు సాధ్యమయ్యేది. నేడు నూతన పారిశ్రామికవేత్తలు ఎలక్ట్రికల్ బైక్‌లు, ఇతర వాహనాలను ఉత్పత్తి చేసే వెసులుబాటును అందుకోగలగడం అభినందనీయమే. కాకపోతే ఎలక్ట్రికల్ వాహనాల బ్యాటరీలను సొంతంగా మన దేశంలోనే తయారు చేసుకునే అవకాశం లేకపోవడం విచారకరం. టాటా, మహీంద్రా, హుందాయ్ లాంటి అనేక బడా ఆటోమొబైల్ కంపెనీలు విదేశాల నుంచి ఎ-గ్రేడ్ బ్యాటరీలను దిగుమతి చేసుకుంటున్నాయి. స్టార్టప్ కంపెనీలు మాత్రం ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకునేందుకు బి,సి గ్రేడ్ బ్యాటరీలను దిగుమతి చేసుకుంటున్నాయి. బడా కంపెనీలు బ్యాటరీలు, ఇతర లోపాల నేపథ్యంలో తమ వాహనాలను మార్కెట్ నుంచి వెనక్కి తీసుకున్న సంఘటనలు లేకపోలేదు. స్టార్టప్ కంపెనీలు లోపభూయిష్ట బ్యాటరీలతోనే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేస్తున్నందునే అవి పేలుళ్లకు గురవుతున్నాయని అంటున్నారు. వాహనాల ఉత్పత్తి ప్రమాణాలను సాంకేతికంగా విశ్లేషించి, నివారణ చర్యలను తీసుకోవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులకు సురక్షిత ప్రయాణ సదుపాయాలను కల్పించాల్సిన ఈ.వి.లు ఓ అసెంబుల్డ్ పరిశ్రమగా కొనసాగుతూ ప్రాణాలను బలి తీసుకుంటున్న వైనం బాధాకరం. ఇటీవలతెలంగాణలోపర్యటించినకేంద్రమంత్రినితిన్‌గడ్కరీ శాస్త్రవేత్తలు, నిపుణులతోవిచారణ కమిటీని ఏర్పాటు చేసి ఏ కంపెనీ తప్పు చేసినట్లు తేలినాభారీజరిమానాతోపాటుకఠినంగాశిక్షిస్తామని హెచ్చరించారు. తక్కువ ధరతో, తక్కువ నిర్వహణా వ్యయంతో, తక్కువ కాలుష్యంతో ప్రమాదాలకు ఆస్కారం లేని ఈ-వాహనాలను ఆవిష్కరి ంచారు. వాటి నాణ్యతను, మన్నికను శాస్త్రీయంగా పరిశీలించి ధ్రువీకరించేందుకు శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. బ్యాటరీ సిస్టమ్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించి వాటి పని తీరును మెరుగు పరచాలి. నిపుణుల సూచనల ప్రకారం వాహనం ఆగిన ఓ గంట తర్వాతనే ఛార్జింగ్ పెట్టాలి. ఛార్జ్ నిల్ అయ్యేంత వరకు చూడకుండా కనీసం 20 శాతం ఉన్నప్పుడే రీఛార్జ్ చేయాలి. వాహనా నికి ఎప్పుడూ వంద శాతం ఛార్జ్ చేయరాదు. 80 శాతం లోపే ఉండాలి. హీట్ సిగ్నల్ వచ్చిన మరుక్షణమే వాహనాన్ని నిలిపి వేయాలి. ఆథరైజ్డ్ ఛార్జర్‌లే ఉపయోగించాలి. పేలుడు బాధితులకు కంపెనీలు, బీమా కంపెనీలు పరిహారం చెల్లించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

# వైసీపీలో కలహాలకు స్మార్ట్ చెక్




విజయవాడ, మే 9 పార్టీ నేతల మధ్య అంతర్గత విభేదాలకు సీఎం జగన్ స్మార్ట్‌గా చెక్ పెడుతున్నారు. అసంతృప్త నేతలకు బుజ్జగిస్తూ.. ఒకరంటే ఒకరు గిట్టని నేతలకు సర్దిజెబుతూ పార్టీ అధినేతగా సక్సెస్ అవుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిఇటీవల ఏపీ కేబినెట్ విస్తరణ తరువాత అధికార వైఎస్సార్సీపీలో ఒక్కసారిగా అంతర్గత పంచాయితీలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా మంత్రి పదవి దక్కని కొందరు కీలక నేతలు బహిరంగంగానే అధిష్టానంపై తమ అసంతృప్తి బయటపెట్టారు. పార్టీ కోసం ఎంతో కష్టపడినా.. చివరికి తమకు నిరాశే మిగిలిందని తమ ఆవేదనను కార్యకర్తల వద్ద చెప్పుకున్నారు. ఇలాంటి నాయకులకు బుజ్జగిస్తునే.. ఇతర ప్రాంతాల్లో ఒకరంటే ఒకరు గిట్టని నేతలను తన వద్దకు పిలిపించుకుని సర్దిచెబుతూ సీఎం జగన్ పార్టీ అధినేతగా సక్సెస్ అవుతున్నారు. ముఖ్యంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి-అనిల్ కుమార్ యాదవ్ ఎపిసోడ్ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పోటాపోటీగా ర్యాలీలు, సభలు నిర్వహించడం వైఎస్సార్సీపీ కార్యకర్తలను అయోమయానికి గురిచేసింది. ఫ్లెక్సీల విషయంలో ఇద్దరి నేతల మధ్య రాజకీయం ముదిరి పాకనపడింది. దీంతో విషయంపై జగన్ వెంటనే ఇద్దరి నేతలను తన వద్దకు పిలిపించుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి.. పార్టీ కోసం పనిచేయాలని ఇద్దరు నేతలకు సర్దిచెప్పారు. దీంతో కాకాణి-అనిల్ కుమార్ యాదవ్ మెత్తబడ్డారు. ఆ తర్వాత తమ మధ్య వివాదాలకు చెక్ పెడుతూ.. ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. కలిసికట్టుగా పనిచేసి.. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి గెలిపించుకుంటామని వారు చెప్పారు. దీంతో జిల్లాలో వైఎస్సార్సీపీలో విభేదాలన్నీ తొలిగినట్లేనని నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. మార్గాని ఇంటికి జక్కంపూడితూర్పుగోదావరి జిల్లాలో ఇద్దరు కీలక నేతల మధ్య విభేదాలకు జగన్ చెక్ పెట్టారు. గత కొంతకాలంగా దూరంగా ఉంటున్న రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమండ్రి ఎంపీ భరత్ రామ్‌లు పాత గొడవలను పక్కనే పెట్టేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సూచనలతో అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి రాయభారంతో ఇద్దరు నేతలు ఒక్కటయ్యారు. ఎంపీ భరత్ రామ్ ఇంటికి వెళ్లిన జక్కంపూడి రాజా.. గతంలో చిన్న, చిన్న విభేదాలు ఉన్నా.. ఇక నుంచి కలసి పనిచేస్తామని చెప్పారు. గతంలో జరిగిన పొరపాట్లను సరిచేసుకుని.. కలిసి పనిచేస్తామన్నారు. ఇటీవలె తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాజా.. ఎంపీ భరత్ రామ్‌తో కలిసిపోవడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నగరి రాజకీయాలు సైతం..నగరి ఎమ్మెల్యేగా ఎన్నికై ఇటీవల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజాకు తన నియోజకవర్గంలోనే సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నారు. సీఎం జగన్ బర్త్ వేడుకలను ఎవరికి వారే వేర్వేరుగా నిర్వహించారు. తమ పార్టీలోనే కోవర్టులు, పార్టీ ద్రోహులు ఉన్నారని అప్పట్లో రోజా చేసిన కామెంట్స్ దుమారం రేపాయి. అదేవిధంగా నిండ్ర ఎంపీపీ ఎన్నికల సమయంలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. అయితే రోజా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇక్కడ అన్నీ సర్దుకున్నాయి. మంత్రి పెద్దిరెడ్డితో రోజా వరుస సమావేశాలతో చిత్తూరు జిల్లాలో వైఎస్సార్సీపీ రాజకీయాలు కూల్‌గా సాగుతున్నాయి. అటు మంత్రి పదవి కోల్పోయిన నేతలను.. ఇటు అంతర్గత గొడవలతో ఎడమొహం పెడమొహంగా నాయకులకు సీఎం జగన్ సర్దిచెప్పడంతో సక్సెస్ అయ్యారని విశ్లేషకులు అంటున్నారు. ఇన్నాళ్ళుగా ఉన్న తమ మధ్య ఉన్న వైర్యాన్ని పక్కన పెట్టి.. అందరూ నేతలు పార్టీ కోసం పనిచేస్తామని ముక్తకంఠంతో చెబుతున్నారు. సమస్య ఏదైనా వస్తే.. పరిష్కరించేందుకు అండగా అధినేత జగన్ ఉన్నారనే ధైర్యం భరోసా అందరిలోనూ నెలకొంది. అంతర్గత విభేధాలను సీఎం జగన్ ఎంతో స్మార్ట్ చెక్ పెడుతున్నారని విశ్లేషకులు అంటున్నారు

# టీడీపీ గూటికి రమణ



కాకినాడ, మే 9, వైఎస్సార్‌సీపీ నేత బొడ్డు వెంకటరమణ టీడీపీలో చేరారు. కాకినాడ జిల్లా అన్నవరం వన్ కన్వెన్షన్ వెంకటరమణకు అధినేత చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటూ పలువురు అనుచరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు వెంకటరమణ. కాకినాడ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానన్నారు. బొడ్డు వెంకట రమణ దివంగత నేత, సీనియర్ రాజకీయవేత్త బొడ్డు భాస్కర రామారావు కుమారుడు. వెంకటరమణ 2014లో రాజమండ్రి నుంచి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వెంకట రమణ తండ్రి భాస్కర రామారావు మరణం తర్వాత రాజకీయాలు పక్కన పెట్టేశారు. ఇప్పుడు రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ అవ్వాలని భావించారు. కొద్దిరోజుల క్రితం వెంకటరమణ అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఫైనల్‌గా టీడీపీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా టీడీపీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన చెబుతున్నారు. వెంకటరమణ రాకతో పెద్దాపురం నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం అవుతుందంటున్నారు. ఈ నియోజకవర్గం నుంచి మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మాజీ మంత్రి చిన రాజప్ప, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు వెంకటరమణను వెంటబెట్టుకుని టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. వెంకట రమణ పార్టీలో చేరేందుకు సముఖత చూపించగా.. అధినేత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వాస్తవానికి ఈ నెల 3న పార్టీలో చేరాలని భావించారు.. కానీ కొన్ని కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల కోసం టీడీపీ ఇప్పటి నుంచే కసరత్తులు మొదలు పెట్టినట్లు కనిపిస్తోంది. అందుకే వెంకటరమణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఒకదాని నుంచి బరిలోకి దింపే అవకాశం ఉందని స్థానికంగా చర్చ జరుగుతోంది. రాజమండ్రి, కాకినాడ లోక్‌సభ స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల విషయంలో క్లారిటీ లేదు. రాజమండ్రి నుంచి 2019 ఎన్నికల్లో పోటీచేసిన మాగంటి రూప పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.. ఇటు కాకినాడ నుంచి పోటీచేసిన చెలమలశెట్టి సునీల్ వైఎస్సార్‌సీపీలో చే?రారు. ఈ రెండు స్థానాల్లో ఏదో ఒకచోట పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. లేకపోతే ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపే అవకాశాలు లేకపోలేదు. వెంకటమరణ తండ్రి భాస్కర రామారావు సీనియర్ రాజకీయనేతగా సుపరిచతమైన వ్యక్తి.. కాబట్టి అది వెంకటరమణకు కలిసొచ్చే అవకాశం ఉంది

# రెంటికి చెడ్డ రేవడిలా వాసుపల్లి



విశాఖపట్టణం, మే 9, వాసుపల్లి గణేష్.. పేరుకే తెలుగుదేశం ఎమ్మెల్యే.. కానీ చేసేది వైసీపీ భజన. తెలుగుదేశం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తన కుమారులను వైసీపీలో చేర్పించారు. అక్కడితో ఆగకుండా వైసీపీ అధికార కార్యక్రమాలన్నీ ఈయన తన పర్యవేక్షణలోనే నిర్వహిస్తూ వచ్చారు. అంతేనా తాను గెలిచిన పార్టీ అధినేతపై విమర్శలు చేస్తూ జగన్ దృష్టిలో పడేందుకు శతథా ప్రయత్నాతు చేస్తూ వచ్చారు. విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన వాసుపల్లి గణేష్ అధికార వైసీపీతో అంటకాగారు. అయితే ఎంత ప్రయత్నించినా ఆయనకు వైసీపీలో అవమానాలే తప్ప ఇసుమంత గౌరవం కూడా దక్కలేదు. ఇంత కాలం ఓపికగా ఎదురు చూసిన వాసుపల్లి గణేష్.. అక్కసంతా వెళ్లగక్కేశారు. ఇంత కాలం తనను అణగదొక్కింది వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అని చెప్పకనే చెప్పేశారు. అంతే కాదు.. జగన్ మళ్లీ సీఎం కావాలంటే ఎంపీలు కాదనీ, గెలిచే ఎమ్మెల్యేలు కావాలని వైసీపీ అధినేతకు హితవు పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ గా విజయ సాయిని తప్పించిన తరువాత వాసుపల్లి గణేష్ గొంతు పెగల్చుకున్నారు. ఇంత కాలం తనకు సీఎంతో అప్పాయింట్ మెంట్ కూడా దొరక్కుండా చేసింది విజయసాయేనని కుండబద్దలు కొట్టారు. తనకు వ్యతిరేకంగా కార్పొరేటర్లను ఎగదోసి.. పార్టీలో ఒంటరిని చేసిన విజయసాయి లక్ష్యంగా మాటల తూటాలు పేల్చారు. కార్పొరేటర్లు, రాజ్యసభ సభ్యులు ఉన్నంత మాత్రాన సీఎం కాలేరని జగన్ ను ఒక లాంటి హెచ్చరిక చేశారు. గెలిచే సత్తా ఉన్న తనలాంటి వారిని దూరం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో నష్టం తప్పదని సుతిమెత్తటి వార్నింగ్ ఇచ్చారు. పైకి ఇందంతా విజయసాయిపై ఉన్న ఆగ్రహాన్ని వెళ్లగక్కినట్లు కనిపిస్తున్నా.. వైసీపీ మాత్రం ఆయనను నమ్మడం లేదు. వాసుపల్లి గణేష్ చూపు ఇప్పుడు తెలుగుదేశంపైకి మళ్లిందని అధికార పార్టీ వర్గాలు అంటున్నాయి. అటు తెలుగుదేశం పార్టీకి దూరమై.. ఇటు నమ్మిన వైసీపీలో ఒంటరై వాసుపల్లి గణేష్ పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిగా మారిందని పరిశీలకులు అంటున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యేలు గెలిస్తేనే సీఎం అంటూ వాసుపల్లి గణేష్ చేసిన వ్యాఖ్యలు మాత్రం వైసీపీలో ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తరువాత వైసీపీలో దాదాపు సీనియర్లంతా అలకపాన్పు ఎక్కి మౌనవ్రతం పట్టడంతో ఆ పార్టీలో అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా ఉంది. రేపు ఎన్నికల ముందు టికెట్ల పంపిణీ సమయంలో ఇది భగ్గుమనే అవకాశం మెండుగా ఉందని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వాసుపల్లి గణేష్ వ్యాఖ్యలు పార్టీలో వాస్తవ పరిస్థితికి అద్దం పట్టాయని అంటున్నారు.

## మాదక ద్రవ్యాల గుట్టు రట్టు

విశాఖపట్నం విశాఖలో పెంటాజోసైన్ ఇంజెక్షన్ల దందా గుట్టు రట్టు చేశారు పోలీసులు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు ఇంజెక్షన్ల బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. వీరు ఒక్కో ఇంజెక్షన్ ను రూ.4000కు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. విశాఖలో మత్తు ఇంజెక్షన్ల దందా జోరుగా జరుగుతోంది. వారంలో రెండోసారి మత్తు ఇంజెక్షన్లను పట్టుకున్నారు పోలీసులు. విశాఖ లీలా మహల్ , భీమిలి ప్రాంతాల్లో పెంటాజోసైన్ ఇంజెక్షన్లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వీరిద్దరూ వెస్ట్ బెంగాల్ కు చెందిన వారిగా గుర్తించారు. ఖరగ్పూర్ నుంచి 1300 రూపాయలకు బాక్స్ కొనుగోలు చేసి విశాఖలో 6000కు అమ్ముతున్నట్లు పోలీసులు తేల్చారు. మత్తు కోసం యువత విచ్చలవిడిగా ఈ ఇంజెక్షన్ ను వినియోగిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. సర్జరీ అయిన రోగులకు మత్తు ఇచ్చేందుకు ఈ పెంటాజోసైన్ ఇంజెక్షన్లను వినియోగిస్తుంటారు వైద్యులు. పక్కా సమాచారంతో దాడులు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు నాలుగు బాక్సు ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఆలయ భూమి కబ్జా వార్తలు

### స్పందించిన దేవాదాయ శాఖ కమిషనర్

నందిగామ ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో శివాలయం వెనుక ఉన్న 15 సెంట్ల భూమిని గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసి జెసిబి మిషన్లతో అందులో ఉన్న రేకుల షెడ్ ని రాత్రికి రాత్రే కూల్చివేసిన ఘటనకు వార్తలు రావడంపై దేవాదాయ శాఖ కమిషనర్ స్పందించారు. నందిగామ దేవాదాయ అధికారిగెల్లి హరి గోపీనాథ్ ను స్థలం తాలుకా పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దేవస్థాన అధికారి ముందుగా పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతు సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం నుండి గ్రామ కంఠం గా ఉన్న భూమి శ్రీ శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిందని దీనిపై క్రయవిక్రయాలు జరపటానికి వీలులేదని వారు వంశీకులు ఉంటే అనుభవించాలే తప్ప దానిని క్రయవిక్రయాలు చదవడానికి వీలు లేదని వారి వంశస్థులు లేకపోతే తిరిగి దేవస్థానానికి చెందుతుందని దేవాదాయ అధికారులు తెలిపారు ఈ భూమికి సంబంధించి తన పైబెదిరింపులుపాల్పడుతున్నారని తనపై దాడి చేయటానికి కూడా ప్రయత్నిస్తున్నారనిదేవస్థాన అధికారి తెలిపారు

## పోలీసుల అదుపులో దొంగ నోట్ల ముఠా

కడప కడప జిల్లా దొంగ నోట్లు చలామణి చేస్తున్న ముఠా గుట్టును పోరుమామిల్ల పోలీసులు రట్టు చేసారు. వారి వద్ద ఉన్న నగదును పరిశీలించి దొంగ నోట్లు గా నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి 4 లక్షల 44 వేల 500 రూపాయల నగదు , 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎనమిది మందిని అరెస్ట్ చేసారు. జిల్లా ఎస్పీ అన్బు రాజన్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. దొంగ నోట్ల చలామణి గుట్టు రట్టు చేసిన పోరుమామిల్ల సి.ఐ. రమేష్ బాబు, ఎస్సై, సిబ్బందిని అయన అభినందించారు.

## మొబైల్ ఫోన్ దొంగ ఆరెస్టు

మైదుకూరుకడప జిల్లా మైదుకూరు భారత్ పెట్రోల్ బంక్ లో గత నెల మొబైల్ ఫోన్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లావాదేవీలు చేసి బాధితుని అకౌంట్ నుంచి 69 వేల నగదు ను ముద్దాయి షేక్ మహమ్మద్ విత్ డ్రా చేసినట్లు పోలీసులు గుర్తించారు. మైదుకూరు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి మొబైల్ ఫోన్, 69 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## వరంగల్ కలెక్టరేట్ లో కలకలం

వరంగల్ వరంగల్ జిల్లా కలెక్టరేటు లో కలకలం రేగింది. గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ ఎదుట పత్తి మిల్లు యజమాని రఘురాం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య కు యత్నించాడు. పత్తి మిల్లు నడవాలంటే లంచం డిమాండ్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసాడు. ఇదివరకు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడంతో మరోసారి గ్రీవెన్ సెల్ కు వచ్చి ఆత్మహత్యకు యత్నించాడు రఘురాం. పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునే యత్నం చేయగా అక్కడున్న వారు అడ్డుకున్నారు. సంబంధిత అధికారులకు ఇదివరకు 45 వేలు లంచంగా ఇచ్చాను. బేల్ కు 50 వేల చొప్పున ఇవ్వాలని కాటన్ సెక్షన్ అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో తన మిల్లుకు పత్తి కేటాయించడం లేదని ఆందోళన వ్యక్తం చేసాడు

## బ్లేజ్ వాడ......

విజయవాడ, మే 9, బెజవాడను ఎండకొదిలేశారు కార్పొరేషన్ అధికారులు. రోడ్ల విస్తరణకో, మరో దానికో ఏలూరు-బందరు రోడ్లుకిరువైపులా ఒక్క పచ్చని చెట్టు కూడా లేకుండా నరికి అవతల పడేశారు. మండు వేసవిలో ఆ రోడ్డులో ఎక్కడ జనానికి కనీసం నీడ కూడా లేని పరిస్థితి. సిగ్నల్స్ వద్ద వాహనాలు నిలపాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు వాహనదారుల బాధలు ఇన్నిన్ని కావు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వారి దుస్థితి చెప్పనలవి కాదు. చెట్లను కూల్చేసి, ఎక్కడా షెల్టర్లు లేకుండా చేసి అధికారులు జనాలను వడదెబ్బకు మీ బాధలు మీరు పడండి అంటూ చేతులు దులిపేసుకునే వారు. కనీసం వేసవిలో ప్రభుత్వ పరంగా బెజవాడ నగరంలో ఒక్కటంటే ఒక్క చలివేంద్ర ఏర్పాటు చేసిన దాఖలాలు కూడా లేవు. ఏవో ప్రైవేటు సంస్థలు అక్కడక్కడా ఏర్పాటు చేసిన చలివేంద్రాలే... దాహార్తులకు దిక్కయ్యాయి. పనుల కోసం విజయవాడకు వచ్చేవారు, చిన్న చిన్న వ్యాపారులు, యాచకుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఎండకు తాళలేక సొమ్మసిల్లిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఎండల్లో బయటకు రావద్దు, వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్న హెచ్చరికలతోనే కార్పొరేషన్ అధికారులు, ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటున్న పరిస్థతి. రానున్న రోజుల్లో ఎండలు మరింత ముదిరే పరిస్థితి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోనికి తీసుకునైనా ప్రజలను వడదెబ్బ నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని బెజవాడ జనం కోరుతున్నారు. రోడ్ల పక్కల చలువ పందిళ్ళు వేసి పనులపై బయటకు వచ్చే వారికి నీడ కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రధాన ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి.

# సైకిల్ ఎక్కిన జిల్లా కలెక్టర్

## పట్టణమంతా ఆకస్మిక తనిఖీలు

పార్వతీపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సైకిలెక్కారు. సోమవారం తెల్లవారక ముందే సైకిల్ ఎక్కారు. ఆకస్మింగా పట్టణాన్ని చుట్టారు. పట్టణం నడి బొడ్డు నుండి పట్టణం పొలిమేరల వరకు తనిఖీలు నిర్వహించారు. పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగం, మురుగు నీటి కాలువలు, మురుగు నీటి నిర్వహణ, రహదారుల పరిశుభ్రత, రహదారి డివైడర్లు, జాతీయ నాయకుల విగ్రహాలు, తాగు నీటి సరఫరా, క్రీడా మైదానం తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్వామి వివేకానంద విగ్రహాన్ని స్వయంగా శుభ్రం చేసారు.పట్టణం పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండరాదని మునిసిపల్ కమిషనర్ సింహాచలంను ఆదేశించారు. వరహాలు గెడ్డలో పూడికలు తీయాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా కాలువల్లో నీరు నిలువ కుండా నిర్వహణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి డివైడర్లకు రంగులు వేయాలని, రహదారులను శుభ్రంగా ఉంచాలని, పశువులు, పందులు రహదారులపై ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పశువుల యజమానులకు అవగాహన కల్పించాలని, అప్పటికి నియంత్రణ లేకపోతే గోశాల వంటి ప్రదేశంలో ఉంచాలని ఆయన అన్నారు. దుకాణదారులు చెత్తను రహదారిపైకి వేయరాదని, డస్ట్ బిన్ లను పెట్టు కోవాలని ఆయన స్పష్టం చేశారు. పట్టణ కేంద్రంలో మంచి వాకింగ్ ట్రాక్ ఉండాలనిసూచించారు. అందుకుప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న ట్రాక్ కు మరిన్ని హంగులు చేకూర్చి మెరుగు పరచాలని అన్నారు. రహదారులపై గుంతలు పూడ్చాలని ఆయన ఆదేశించారు. జాతీయ నాయకుల విగ్రహాలను గౌరవిం చడం మన బాధ్యత అని పేర్కొంటూ ఉన్న విగ్రహాలను శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. పార్వతీపురం ఇప్పటి వరకూ డివిజన్, మునిసిపాలిటీ కేంద్రంగా మాత్రమే ఉందని ప్రస్తుతం స్థాయి పెరిగి జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. జిల్లా కేంద్రానికి ఉండాల్సిన హంగులు క్రమంగా ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# టీడీపీ వైపు..అవంతి చూపు

విశాఖపట్టణం, మే 9, అయ్యాయో మంత్రి పదవీ పోయెనే.. ఉన్నది కాస్తా ఊడింది.. పరువంతా గంగలో కలిసిందీ.. టికెట్ వస్తుందో రాదో తెలియదే' అని పాడుకోవాల్సిన స్థితి ఏర్పడింది ఆంధ్రప్రదేశ్ తాజా మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అలియాస్ అవంతి శ్రీనివాసరావు పరిస్థితి. గురువుకు నామం పెట్టాడు.. వైసీపీ జెండా పట్టాడు.. అమాత్యుడయ్యాడు.. అయినా తన నియోజకవర్గానికి చేసిందేమీ లేక చేతులెత్తేశాడనే విమర్శలు ఆయనపై వస్తున్నాయి. భీమిలి నియోజకవర్గంలో అవంతిని గెలిపించిన జనమే ఇప్పుడు ఆయన అంటే కారాలు మిరియాలు నూరుతున్నారంటున్నారు. అవంతి శ్రీనివాసరావుపై విశాఖ జిల్లాలో ప్రత్యేకించి భీమిలిలో చెప్పలేనంత వ్యతిరేకత వస్తోందట. దాంతో ఏపీ సీఎంగా అవంతి మంత్రి పదవిని ఊడబెరికేశారు. వైసీపీ అధినేతగా వచ్చే ఎన్నికల్లో ఆయనకు టికెట్ కూడా ఇచ్చే పరిస్థితి ఉండబోదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తనకు ఇక వైసీపీలో నూకలు చెల్లిపోయినట్లు సమాచారం వస్తున్న నేపథ్యంలో తన రాజకీయ గురువు గంటా శ్రీనివాసరావు ద్వారా మళ్లీ టీడీపీలో చేరేందుకు యత్నాలు చేస్తున్నారనే ఊహాగానాలు వస్తున్నాయి. మూడేళ్లు ఏపీ కేబినెట్లో ఉన్నప్పటికీ విశాఖ జిల్లాకు గానీ, సొంత నియోజకవర్గం భీమిలికి గానీ అవంతి చేసిందేమీ లేదనే ఆరోపణలు ఉన్నాయి. మంత్రి పదవిలో ఉన్నప్పుడు అవంతి రూటే సెపరేటు అన్నట్లు వ్యవహరించేవారంటారు. మహిళలను ఉద్దేశించి మాట్లాడినా.. విపక్ష నేతలపై విరుచుకుపడినా అవంతి స్థాయి, స్థానం వేరు అంటారు. గురువు గంటా శ్రీనివాసరావుకు నామం పెట్టి వైసీపీలో చేరారు. అమాత్య పదవిని అనుభవించారు. విశాఖ జిల్లాలో అప్పుడు ఏకైక మంత్రిగా తన హవా కొనసాగించాలని అవంతి ప్రయత్నించారు. మంత్రిగా శాఖాపరమైన వ్యవహారాల కన్నా రాజకీయంగా దూకుడుగా ఉండేందుకే అవంతి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. టీడీపీ నేతలపై విరుచుకుపడడం,



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించడం, టీడీపీ అధినేత చంద్రబాబుకు కౌంటర్లు వేశారు. అక్కడితో ఆగకుండా మిత్రుడు, రాజకీయంగా ప్రత్యర్థి అయిన గంటా శ్రీనివాసరావుపై వ్యక్తిగత విమర్శలకు అవంతి దిగడం జిల్లా ప్రజలకు అంతగా రుచించలేదంటారు. మామూలుగానే గంటా శ్రీనివాసరావుకు జిల్లాలో మంచి పట్టు ఉందంటారు. అలాంటి గంటాపై అవంతి విమర్శలు చేయడం జిల్లా ప్రజలకు నచ్చలేదంటారు. అవంతికి విశాఖ జిల్లాలో విజయసాయిరెడ్డి ఎలాంటి ప్రాధాన్యత లేకుండా చేశారు. దాంతో కేవలం భీమిలికే ఆయన పరిమితం కావాల్సి వచ్చింది. మంత్రిగా ఉన్నప్పుడు అవంతిపైన భూ ఆక్రమణల విమర్శలు వెల్లువెత్తాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అవంతిపై ఇవే ఆరోపణలు చేసిన విషయం గుర్తుండే ఉంటుంది. దాంతో పవన్ కళ్యాణ్ ను అవంతి ఛాలెంజ్ చేయడమే కాకుండా సమాధానం చెప్పుకునేదాకా వెళ్లింది. పవన్ ప్యాకేజీ స్టార్ అనే దాకా బరితెగించడంతో జనసైనికుల నుంచి, పవన్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారాయన. అవంతి ఇలాఖా భీమిలి పరిధిలోనే భూ వివాదాలు ఎక్కువగా రావడం కూడా ఆయన ప్రతిష్ట మసకబారేలా చేశాయంటారు. ఇలా ఎన్నెన్నో ఆరోపణల నేపథ్యంలో అవంతికి ఈ సారి జగన్ టికెట్ ఇచ్చే పరిస్థితి లేదనే చర్చ వైసీపీ రాజకీయ వర్గాల్లోనే జరుగుతుండడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో పవన్ పార్టీలోకి వెళ్దామంటే అవంతికి దారి కనిపించడం లేదట. వైసీపీ తిరస్కరిస్తే.. టీడీపీలోకి అయినా వెళ్లాలని అవంతి ఇప్పుడు స్వాభిమానం పక్కన పెట్టి గంటా శ్రీనివాసరావు ద్వారా రాయబారం నడపాలని యోచిస్తున్నారట. విశాఖ ఉక్కు ఉద్యమంలో అవంతి సరిగా స్పందించలేదనే విమర్శలు ఉన్నాయి. భూ ఆక్రమణల ఆరోపణలు అవంతిని అల్లరిపెడుతున్నాయి. 'పిచ్చివేషాలు వేయకుండా ఇంటికి రా, నా మాట విను, అన్ని రకాలుగా బాగానే ఉంటది. అరగంటలో పంపించేస్తా.. చెప్పిన మాట విను. నా కోసం అరగంట సమయం కూడా కేటాయించలేవా? ఏం చేస్తున్నావ్? రాకపోతే నీ ఇష్టం.. వస్తే మంచి భవిష్యత్తు బాగుంటుంది' ఏమైనా పరువు మిగిలి ఉందంటే దాన్ని భీమునిపట్నం బీచ్ లో కలిపేసిందంటారు. విశాఖ రైల్వే జోను విషయంలో అవంతి ఎంపీగా ఉన్నప్పుడు 'జోనూ లేదు.. తొక్కా లేదు' అని చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడాయన రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయొచ్చంటున్నారు. చిరంజీవి పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి, ఎమ్మెల్యే అయిన అవంతి చిరంజీవితో పాటే కాంగ్రెస్ లో కొనసాగి, ఆనక టీడీపీలో చేరి ఎంపీ అయి, ఆ తర్వాత వైసీపీ తీర్థం పుచ్చుకుని మంత్రి పదవి అందుకుని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయికి వెళ్లారు. అందుకే కాబోలు జనసేన నేత, పవన్ కళ్యాణ్ అన్న నాగబాబు 'పశువులు కూడా ఏ గడ్డి పడితే ఆ గడ్డి తినవు' అని చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయంటారు. మొత్తానికి అవంతి వేస్తున్న కుప్పిగంతులు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ఎటు తీసుకెళతాయో అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ఆర్టీసీ బస్సులకు స్టీల్ బాల్...

రాజమండ్రి, మే 9 ( ఓ ఆర్టీసీ డ్రైవర్‌కు వచ్చిన అద్భుతమైన ఆలోచన ఇది. చెప్పడానికి చిన్న ఐడియా అయినా సరే.. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఉపయోగపడుతోంది. కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన సత్యనారాయణరాజు రావులపాలెం ఆర్టీసీ డిపోలో డ్రైవర్. సాధారణంగా వాహనాలకు కుడి, ఎడమ వైపు అద్దాలు ఉంటాయి. వీటి ద్వారా వెనుక నుంచి వచ్చే వాహనాలను గుర్తించొచ్చు. వీటిని గమనిస్తూ డ్రైవింగ్ చేస్తూ జాగ్రత్త వహిస్తాం. కానీ బస్సు డ్రైవర్‌ల విషయానికి వస్తే.. బస్సు ఎదురుగా ఐదు అడుగుల వరకూ కనిపించని పరిస్థితి. కొన్ని సందర్భాల్లో డిపోలు, బస్టాపుల్లో ఆగినప్పుడు బస్సు ముందు వైపు నుంచి ప్రయాణికులు అటూ, ఇటూ తిరుగుతుంటారు. ఒక్కో సమయంలో జనాలు కనిపించక, ఎవరూ లేరనుకుని బస్సు ముందుకు పోనించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని ఘటనల్లో ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయి. రావులపాలెం బస్టాండ్‌లో కూడా ఒకటి, రెండు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాలను ఎలాగైనా నివారించాలని సత్యనారాయణరాజు భావించారు. అప్పుడే సత్యనారాయణరాజుకు ఓ ఆలోచన వచ్చింది. బస్సుకు ముందు వైపు ఓ స్టీల్ బాల్ పెట్టాలని ప్లాన్ చేశారు. ముందు ప్రయోగాత్మకంగా తీసుకొచ్చి అమర్చారు. ఈ స్టీల్ బాల్ 180 డిగ్రీల కుంభాకారంలో ఉంది.. దానిని డ్రైవర్ సీటుకు కుడివైపు రెండు అడుగుల రాడ్‌కు సెట్ చేశారు. ఈ స్టీల్ బాల్‌లో బస్సు ముందు భాగం ఎడమ నుంచి కుడివైపు డ్రైవర్ డోర్ వరకూ కనిపిస్తోంది.. అంటే బస్సు ముందు వైపు ఎవరైనా ఉన్నా తెలుస్తుంది. ఈ ఐడియాతో ప్రమాదాలకు చెక్ పెట్టొచ్చని సత్యనారాయణరాజు చెబుతున్నారు. ఈ స్టీల్ బాల్ ఆలోచనపై అధికారులు కూడా ఆలోచన చేస్తున్నారు. అన్ని బస్సులకు అమర్చాలని భావిస్తున్నారట. అంతేకాదు ఒక్కో బాల్ ఖర్చు కూడా రూ.100 మాత్రమేనట. మొత్తానికి తనకు వచ్చిన ఓ వినూత్నమైన ఆలోచనను ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, కండక్టర్లు అభినందిస్తున్నారు.

# దేవాలయాల్లో ప్లాస్టిక్ బ్యాన్

విజయవాడ, మే 9, ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల్లో ఇక నుంచి ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో పాటు ప్లాస్టిక్ కవర్లలో పూజా సామగ్రిని ఆలయాల్లోకి ఇకపై అనుమతించబోమని తేల్చి చెప్పింది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉండే దుకాణాల్లో సైతం ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకాలను నిషేధించనున్నారు. ప్రసాదాల పంపిణీలోనూ చిన్నచిన్న ప్లాస్టిక్ సంచుల వినియోగానికి పూర్తిగా చెక్ పెట్టాలని సంకల్పించింది. తొలి దశలో జూలై 1 నుంచి 6 (ఏ) కేటగిరీగా వర్గీకరించిన ప్రధాన ఆలయాలన్నింటిలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించనున్నారు. ఈ మేరకు ఈవోలకు దేవదాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి రూ. 25 లక్షలు, ఆపైన ఆదాయం ఉండే ఆలయాలను దేవదాయ శాఖ 6 (ఏ) కేటగిరీగా వర్గీకరించింది. రాష్ట్రంలో దేవదాయ శాఖ పరిధిలో మొత్తం 24,699 ఆలయాలు, మఠాలు, సత్రాలు ఉండగా... ఇందులో 174 ఆలయాలు, 28 సత్రాలు, మఠాలు 6 (ఏ) కేటగిరీ కిందకు వస్తాయి. జూలై 1 నుంచి ఆయా ఆలయాలు, మఠాలు, సత్రాలలో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించేందుకు తగిన చర్యలు చేపట్టాలని దేవదాయ శాఖ ఇప్పటికే ఆయా ఆలయాలు, సత్రాల ఈవోలకు ఆదేశాలు జారీ చేసింద. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గత కొద్ది నెలల నుంచి ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అమలవుతున్న తరహాలోనే ప్రధాన దేవాలయాల్లో శుభ్రమైన మంచి నీటి సరఫరాకు చర్యలు చేపడతారు. అలాగే మంచి నీటి సరఫరా పాయింట్ల వద్ద స్టీల్ గ్లాస్‌లను అందుబాటులో ఉంచుతారు. భక్తులు ఇంటి నుంచి మంచినీరు తెచ్చుకున్నా గాజు సీసాలు లేదంటే స్టీల్ బాటిళ్లలో తెచ్చుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# ఔను..వాళ్లిద్దరూ కలిశారు...

గుంటూరు, మే 9 (న్యూస్ పల్స్) వాళ్లిద్దరూ ఒకే పార్టీకి చెందిన వారు. అంతేనా ఆ పార్టీలో ఇరువురూ కీలకమైన వారే.. ఇరువురూ పార్టీ అధినేతకు సన్నిహితులే.. పార్టీలో పవర్ సెంటర్లే. అయితేనేం ఇద్దరూ ఉత్తర దక్షిణ ధృవాలు. ఇరువురి మధ్యా సత్సంబంధాలు ఉన్నాయా అంటే.. ఎవరూ ఉన్నాయన్న సమాధానం ఇవ్వరు. అలా అని ఇరువురి మధ్యా విబేధాలు ఇప్పటి వరకూ బహిర్గతమైందీ లేదు. ఇద్దరూ పాలిష్ట్ పొలిటీషియన్లే.. తమ అయిష్టతను బయటప డనీయరు. అలాగని ఇరువురూ కలుసుకుని ఆత్మీయంగా మాట్లాడు కున్న దాఖలాలు కూడా ఇటీవలి వరకూ లేవు. వైసీపీలో సజ్జల, విజయసాయిలిద్దరూ రెండు పవర్ సెంటర్లని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. ఇటీవలి కాలంలో పార్టీలో విజయసాయి ప్రాధాన్యం తగ్గిందని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. విజయసాయి కంటే ముఖ్య మంత్రి జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనడానికి దాఖలాలు కూడా ఉన్నాయి. పాలనా వ్యవహారా లు, పార్టీ కార్యక్రమాలు, విధాన నిర్ణయాలు, చివరికి మంత్రివర్గ కూర్పు.. ఇలా అన్ని విషయాలలోనూ సజ్జల మాటే చెల్లుబాటైంది. విజయసాయిని పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పించి ఆ బాధ్యతలను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి అప్పగించడంతో పార్టీలో విజయ సాయి ప్రాధాన్యత గణనీయంగా తగ్గిందని రూఢీ అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే విజయసాయి సజ్జల నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. పార్టీ వర్గాలలోనే కాదు, రాజకీయ సర్కిళ్లలో కూడా ఈ భేటీ ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. అందరిలో ఆసక్తి రేకెత్తేలా చేసింది. ఇంతకీ వీరిరువురి మధ్యా భేటీలో ఏ విషయంపై చర్చించుకున్నారన్నది అధికారికంగా వెల్లడి కాకపోయినా.. విజయసాయి తాను నిర్వహిస్తున్న జాబ్ మేళాలపై సజ్జలకు వివరణ ఇచ్చారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ గా ఉన్న సమయంలోనే విజయం సాయి ఆర్బాటంగా జాబ్ మేళాల నిర్వహణ తలపెట్టారు. అయితే పార్టీ కోసం కాకుండా సొంత ప్రాభవాన్ని పెంచుకునేందుకే విజయసాయి జాబ్ మేళాల నిర్వహణ తలపెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. జగన్ కు కూడా వీటి నిర్వహణ ఇష్టం లేదన్న వార్తలు వినవచ్చయి. అయితే వీటినేం పట్టించుకోకుండా విజయసాయి విశాఖ, తిరుపతిలలో జాబ్ మేళాలు నిర్వహించేశారు. మూడో జాబ్ మేళా శని, ఆదివారాలలో గుంటూరులో జరగనుంది. దానిపై వివరణ ఇచ్చేందుకే విజయసాయి స్వయంగా సజ్జల ఇంటికి వెళ్లారని పార్టీ వర్గాల సమాచారం. అయితే విజయ సాయి స్వయంగా సజ్జల ఇటికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందంటే పార్టీలో సజ్జల ఆధిపత్యాన్ని ఆయన అయిష్టంగానైనా సరే అంగీకరించినట్లేనని అంటున్నారు. మొత్తం మీద సజ్జల, విజయ సాయి భేటీ వైసీపీలో ఓ రేంజ్ చర్చకు దారి తీసింది.

# ఏపీలో టీడీపీ దూకుడు..డీలాపడ్డ వైసిపి

అమరావతి మే 9 ఏపీలో టీడీపీ దూకుడు పెంచింది. పోరాటాలతో క్షేత్రస్థాయికి వెళుతోంది. పన్నులు, చార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి స్పందన లభిస్తోంది. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అనంతరం ముగ్గురు మంత్రులు స్వయంకృతాపరాధంతో సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. పేపర్ లీకేజ్‌పై మంత్రి బొత్స, వివాదాస్పద వ్యాఖ్యలతో హోంమంత్రి, పోలవరంపై పరస్పర విరుద్ధ ప్రకటనలతో జలవనరుల శాఖ మంత్రి డిఫెన్స్‌లో పడ్డారు. మిగతా మంత్రులు కూడా టీడీపీపై మాట్లాడడంలేదు. ఈ పరిణామాలను సీఎం జగన్‌కు ఎంతమాత్రం నచ్చడంలేదు. కేబినెట్ సమావేశంలో అధికారిక ఎజెండా పూర్తి అయిన అనంతరం తాజా రాజకీయ పరిణామాలు.. గడప గడపకు వైసీపీ కార్యక్రమం, ప్రతిపక్షంపై విమర్శల దాడి పెంచడం వంటి అంశాలపై చర్చించి కొత్త మంత్రులకు సీఎం జగన్ దిశ నిర్దేశం చేయనున్నారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అనంతరం కొత్త మంత్రులతో కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ వెలువడింది. 13న ఉదయం 11 గంటలకు సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ నోటిఫికేషన్ వెలువరించారు. ఎజెండాకు సంబంధించిన అంశాలను పంపాలని ఆయా శాఖల కార్యదర్శులను కోరారు. గత నెల రోజులుగా వివిధ అంశాలపై ప్రభుత్వం పలు నిర్ణయాలు ప్రకటించిన వాటిపై కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలపనున్నారు

# దమ్ముంటే కర్నూలు నుంచి పోటీ చెయ్!



కర్నూలు(రాజ్‌విహార్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు దమ్ముంటే కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలవాలని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం కర్నూలు పాతబస్తీలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు చోట్ల పోటీ చేసి ఘోరంగా ఓడిపోయిన పవన్‌కు ప్రజా సంక్షేమ పాలనపై విమర్శించే అర్హత లేదన్నారు. ఆయన ఉనికిని కాపాడుకునేందుకే పర్యటనలు చేస్తున్నారని, నిజంగా ప్రజాబలం ఉంటే కర్నూలులో పోటీ చేయాలన్నారు. గోదావరి జిల్లాల కంటే ఇక్కడ ఘోరంగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతూ పర్యటనలు చేస్తున్నారు తప్ప ప్రజా మేలు కోసం కాదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీల్లో 95 శాతానికి పైగా అమలు చేశారని, అందులో అత్యధిక శాతం బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు మేలు చేసేవి ఉన్నాయన్నారు. పవన్ ఒకవైపు బీజేపీతో కాపురం చేస్తూ.. మరోవైపు టీడీపీతో జత కట్టేందుకు తహతహలాడుతున్నారని పేర్కొన్నారు. కర్నూలుకు వచ్చిన ఆయన రైతుల గురంచి మాట్లాడడం కాదని.. గతంలో చంద్రబాబు కర్నూలుకు ఇచ్చిన హామీలపై మాట్లాడి ఉంటే ప్రజలు వినేందుకు బాగుండేదన్నారు. వాస్తవానికి రైతుల వ్యతిరేకి అయిన చంద్రబాబుతో సహా ఆ పార్టీ నేతలు అన్నదాతల మేలు కోరి మాట్లాడేందుకు ఏమీ లేదన్నారు. నటుడు పవన్ కళ్యాణ్‌కు స్క్రిప్ట్ ఇచ్చి పంపించారని, ఆయన పర్యటనల్లో దానిని చదువుతూ బాబు మెప్పు పొందుతున్నారని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కోరి తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలు దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచాయన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, రుణాల పంపిణీ, విత్తన సరఫరాతో పాటు ఎన్నో రకాల మేలు చేస్తున్నారని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా వైఎస్ఆర్‌సీపీని ఏమీ చేయలేరని అన్నారు. సమావేశంలో పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చలేని మున్సిపల్ అధికారులు

## రోడ్లపై నిరసనలకు దిగుతున్న ప్రజలు

నంద్యాల నంద్యాల మున్సిపాలిటీ యందు ప్రజలకు నీరు సరఫరా చేయడంలో మున్సిపల్ అధికారులు చేతగాక చేతులు ఎత్తేశారు అని పబ్లిక్ వాయిస్ వినబడుతుంది . నీటి కోసం రోడ్లపై నిరసనలకు దిగిన ప్రజలు . ఏప్రిల్ నెల జరిగిన మున్సిపల్ సమావేశంలో అధికార ప్రతి పక్ష పార్టీల కౌన్సిలర్లు నీటి సమస్య పై అధికారులకు పదే పదే విజ్ఞప్తిలు చేసిన కూడ అధికారులు పట్టించుకోవడంలేదని కౌన్సిలర్లే ఆరోపణలు చేస్తున్నారు. నీటి సరఫరా సమస్యలు తీర్చలేక పోవడంతో ప్రజలు ఖాలి బిందెలతో రోడ్డెక్కి ధర్నాలకు దిగాల్సి వస్తుందని ప్రజలు చెబుతున్నారు . కనీసం రెండు మూడు రోజులకు కొకసారైన నీరు వదలడం లేదని ప్రదాన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మా బాధలు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని మిడియో ముంగిట ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ మీటింగ్ లో కౌన్సిలర్లు నీటి సమస్య పై అధికారులపై ఆవేశంతో మాట్లాడడం తప్ప ఆచరణలో అమలు కావడం లేదంటున్నారు . అలాగే పారిశుధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తీయడం పని సరిగ్గా చేయించక పోవడంతో చిన్న పాటి వర్షానికి మురుగు నీరు రోడ్లపై ప్రవహించడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు . పన్నులు వసూళ్లు చేయడం మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైయారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి . ఇప్పటికైనా నీటి సమస్య పై ఎమ్మెల్యే. మరియు అధికారులు చొరవ తీసుకుని నీటి సమస్య లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే ఖాళీ బిందెలతో ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్ దృష్టికి తీసుకుని పోతామని హెచ్చరించారు .

# కరోనా నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీస్ శాఖ కొరడా

**జిల్లా వ్యాప్తంగా మాస్క్ ధరించని 152 మందిపై రూ.33,170 జరిమానా విధించిన పోలీసులు**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..**

**జిల్లా ఎస్.పి.. కే.కే.ఎన్ అన్బురాజన్ హెచ్చరిక**

కడప కరోనా నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జిల్లా పోలీసు శాఖ కొరడా ఝుళిపిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన షాపుల వారిపై, షాపుల వద్ద వినియోగదారులు సామాజిక దూరం పాటించేలా చర్యలు చేపట్టని వారిపై విపత్తు నిర్వహణ చట్టం క్రింద కేసులు, అలాగే మాస్క్ ధరించకుండా నిర్లక్ష్యంగా రోడ్లపై తిరిగే వారికి జరిమానాలు విధిస్తున్నట్లు, జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ తెలిపారు. ఆదివారం మాస్క్ ధరించని 152 మందికి రూ.33,170 జరిమానా విధించడం జరిగిందన్నారు. కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా ప్రజలు తమ వంతు బాధ్యతను గుర్తించి పోలీస్ శాఖ కు సహకరించాలని, తమ సంరక్షణ, ఇతరుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా మాస్కులు వేయించాలని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్.అన్బురాజన్ కోరారు. మీ ఆరోగ్య సంరక్షణ మీ చేతుల్లోనే ఉందని, తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. ఎదుటి వారితో మాట్లాడే సమయంలో ఖచ్చితంగా భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు ధరించి మాట్లాడాలని సూచించారు. నిత్యావసరాలు, కూరగాయలు, మందులు, తదితర దుకాణాలకు వెళ్లిన సందర్భాలలో

సామాజిక దూరం పాటించాలని, దుకాణాల వద్ద వినియోగదారులు సామాజిక దూరం పాటించేలా దుకాణదారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే దుకాణదారులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ హెచ్చరించారు.

# రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి బాధితుల తాకిడి

## స్వయంగా బయటకు వచ్చి వినతులు స్వీకరించిన ఆర్ డి ఓ

బద్వేలు బద్వేల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి సోమవారం బాధితులు భారీ సంఖ్యలో వచ్చారు సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం యధావిధిగా నిర్వహించారు డివిజన్ పరిధిలోని 12 మండలాల బాధితులు డివిజన్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు ఆర్డీవోకు విన్నవించారు ప్రజల తాకిడి ఎక్కువ కావడంతో ఆర్ డి ఓ ఆకుల వెంకట రమణ తన గది నుంచి బయటికి వచ్చి స్వయంగా బాధితుల వద్దకు వెళ్లారు వారి నుంచి వినతులు స్వీకరించడంతో పాటు బాధితులు చెప్పినవన్నీ ఆలకించారు సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని ఆయన బాధితులకు హామీ ఇచ్చారు వచ్చిన వినతులను ఆర్ డి ఓ స్వయంగా పరిశీలించి ఆయా మండలాల తాసిల్దార్ లకు పంపారు వీటిని త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆర్ డి ఓ వారిని ఆదేశించారు స్వయంగా బాధితుల వద్దకే ఆర్ డి ఓ రావడంతో బాధితులు సంతోషపడ్డారు వారి సమస్యలు స్వయంగా తెలుసుకోవడంతో పాటు వారి ఆవేదన వినడం జరిగింది

# రాయలసీమ యూనివర్సిటీ వీసీ ని రీకాల్ చేయాలి

## గవర్నర్ కు లేఖ రాసిన పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ




ఎమ్మిగనూర్, ఎమ్మిగనూరు పట్టణంలో రాయలసీమ యూనివర్సిటీ పరిరక్షణకై,వీసీ ఆనంద్ రావు ని రీకాల్ చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ బిశ్వభూషణ్ కు మెయిల్ ద్వారా లేఖ పంపడం జరిగిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా ఉపాధ్యక్షులు బి.మహేంద్ర బాబు తెలిపారు. సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వాసి అయిన వీసి ఆనంద రావు రాయలసీమ యూనివర్సిటీ ని పది సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని విమర్శించారు.అదేవిధంగా 153 విద్యార్థుల కుటుంబాలకు తీవ్ర నష్టం చేసి,విద్యార్థుల్లో మనోధైర్యాన్ని కోల్పోయేలా చేసి,వారి జీవితాన్ని నాశనం చేసారని విమర్శించారు.హైకోర్టులో స్టే ఉన్న ప్రొఫెసర్లకు ఉన్నత పదవులు కట్టబెట్టడం అంటే యూనివర్సిటీని అమ్మడమే అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన 13 మంది విద్యార్థులను సస్పెండ్ చేయడం దుర్మార్గం అని అన్నారు.డిటెన్షన్ విధానం వల్ల విద్యార్థులను విద్యకు దూరం చేయడం సిగ్గుచేటని అన్నారు.153 మంది విద్యార్థులను పరీక్ష అనుమతించాలని,అక్రమ కేసులు,అక్రమ సస్పెన్షన్ లు ఎత్తివేయాలని,అక్రమ ప్రొఫెసర్లను పదవుల నుండి తొలగించాలని,విద్యార్థుల జీవితాన్ని నాశనం చేశారన్నారు. కావున ఇప్పటికైనా గవర్నర్ గారు తక్షణమే స్పందించి యూనివర్సిటీ స్వయంప్రతిపత్తిని బజారుకు ఈడుస్తున్న రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆనందరావును వెంటనే వీసీ పదవి నుంచి రీకాల్ చేసి, యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడిపించే నూతన వీసీ ను నియమించి యూనివర్సిటీ ని అభివృద్ధి చేయాలని లేనిపక్షంలో ఈనెల 14వ తేదీన రాజ్ భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు శివ,శరత్,రవి,సురేష్,మల్లి, ప్రవీణ్,శరత్,నాగరాజు,సూర్య,నవీన్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలను చింపడం కాదు కౌలురైతులను ఆదుకోండి

## జగదీష్ బాబు పాణ్యం మండలం జన సేన నాయకులు

నంద్యాల :-. పాణ్యం మండలం జనసేన పార్టీ నాయకులు యన్.జగదీష్ బాబు సోమవారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఆదివారం నాడు కౌలు రైతు భరోసా యాత్ర విచ్చేసినటువంటి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక నమస్కారాలు. అలాగే రైతు భరోసా యాత్రలో 130 కౌలు రైతుల కుటుంబాలకు కోటి 30 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు . అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సహాయం చేయకపోయినా కూడా, అధికారంలో లేనటువంటి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చనిపోయిన రైతులను గుర్తించి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు . కర్నూలు జిల్లా సిరివెళ్ల రచ్చబండ యాత్రను చూసి ఓర్వలేని కొంతమంది వైసీపీ నాయకులు జనసేన పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను యుద్ధ వాతావరణంగా చింపడం జరిగిందని తెలిపారు . ఈరోజు ఒకటే చెబుతున్నాం ఫ్లెక్సీలు చింపడం పై ఉన్న శ్రద్ధ చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవడంలో చూపించండి అని అన్నారు . విమర్శించే ప్రభుత్వ ప్రతినిధులరా మొదట మీరు చనిపోయినటువంటి కౌలు రైతుల కుటుంబాలకు తక్షణ సహాయం చేసి పరామర్శించండి తర్వాత విమర్శలు చేయండి అంతే గాని గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు .



2024 సంవత్సరంలో కూకటివేళ్లతో మీ పార్టీ ని పీకేస్తాం అని హెచ్చరించారు .

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప మే 09 : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ , డిఆర్వో మాలోల, డిఆర్డీఏ, ఏపీఎంఐపి పీడి మధుసూదన్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ రామమోహన్, అనుడ విసి శ్రీలక్ష్మి..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన స్పందన పోర్టల్ ద్వారా.. ప్రజా సమస్యలను మరింత సులభతరంగా, నాణ్యతతో పరిష్కరించడంతో పాటు.. పరిష్కార నివేదికను కూడా సంబందిత పోర్టల్లో పొందుపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాల మేరకు ఫలితాలను సాధించాలన్నారు. ×ప్రస్తుతం రాష్ట్రంలో కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగిపోనందున ... అధికారులు, వారి సిబ్బంది, ప్రజలు అందరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటిస్తూ ... తరచుగా సానిటైజర్ తో కానీ సబ్బుతో కానీ చేతులను శుభ్రం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. కోవిడ్ ప్రొటోకాల్ ను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరులను కూడా కొవిడ్ బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు.

అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు సిద్దవటం మండలం, ఉప్పరపల్లె గ్రామానికి చెందిన సి.వరలక్ష్మి.. డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్న తన కుమార్తెకు.. అర్హతలు వున్నా కూడా.. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన లబ్ది సాయం అందలేదని.. తనకు న్యాయం చేయాలని.. కోరుతూ స్పందనలో అర్జీని సమర్పించారు.× మైదుకూరు మండల కేంద్రం.. గాంధీనగర్ కు చెందిన మునగాల శేఖరమ్మ.. తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ.. స్పందనలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష పీడి ప్రభాకర రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.నాగరాజు, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, రిమ్స్ సూపర్ ఇన్ టెండెంట్ డా.ప్రసాద్, గృహనిర్మాణ శాఖ పీడి కృష్ణయ్య, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి బ్రహ్మయ్య, జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, ఉద్యానశాఖ డిడి వజ్రశ్రీ, గ్రౌండ్ వాటర్ డిడి మురళి, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ లకు కూడా జేఎల్ పదోన్నతులు ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఎమ్మిగనూర్ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి మాత్రమే జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ కల్పించేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ గారు ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తప్పుపడుతూ, స్కూల్ అసిస్టెంట్ లకు కూడా జేఎల్ పదోన్నతుల ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రంగన్న, శివయ్యలు ప్రకటన చేస్తూ గతంలో జేఎల్ పోస్టులు యాభై శాతం రిక్రూట్మెంట్ ద్వారా నేరుగా భర్తీ చేస్తే, 40 శాతం స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించడం ద్వారా, మరో



పది శాతం ఖాళీలను నాన్ టీచింగ్ సిబ్బందికి పదోన్నతి కల్పించడం ద్వారా భర్తీ చేసేవారని మధ్యలో 223 జీవో ని తీసుకొచ్చి 2005 నుండి స్కూల్ అసిస్టెంట్ లకు జేఎల్ పదోన్నతుల అవకాశమే లేకుండా తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఒకవైపు 40% ఖాళీలను అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతుల అవకాశం కల్పించకుండా ద్వంద్వప్రమాణాలతో మరోవైపు కేవలం నాన్ టీచింగ్ స్టాఫ్ కు మాత్రమే పదోన్నతి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరించడాన్ని నిరసిస్తూ తక్షణమే స్కూల్ అసిస్టెంట్ లకు కూడా జేఎల్ పదోన్నతులు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ లో భాస్కర్ రెడ్డి, నాగరాజు, పాండురంగారెడ్డి, నరసింహులు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, కాశింజీ, పాపన్న, తిక్కస్వామి, రామసుబ్బారెడ్డి, సంజీవ్, హరినాథ్ గౌడ్, రాజమౌళి, ప్రసాద్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు

## భోజన వసతి కల్పించిన ఎస్పీ శివ శంకర్ రావ్ప

ఆత్మాకూరు... ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన బాధితులకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భోజన ఏర్పాట్లు చేసి వచ్చిన బాధితులకు భోజనం వడ్డించి వారి ఆకలి తీర్చారు. స్పందన కార్యక్రమం లో వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు చేయడం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ విజయరావు వచ్చిన బాధితులకు భోజన ఏర్పాట్లు సమకూర్చడం హర్షనీయమని అదే స్పూర్తితో జిల్లాలోని ప్రతి స్టేషన్ లో స్పందన కార్యక్రమం లో వచ్చిన బాధితులకు భోజన ఏర్పాట్లు చేయడం సంతోష దాయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహేష్ హీరోయిన్ మూవీని పట్టించుకునేవారే లేరా?

థిచేటర్లలో ఓటీటీల్లో విడుదలయ్యే ప్రతీ సినిమాకు ఇప్పుడు పబ్లిసిటీ తప్పనసరి. అది సరిగా లేకపోతే సినిమా ఎప్పుడు వచ్చింది.. ఎప్పుడు వెళ్లిందో కూడా ఎవరికి తెలియడం లేదు. దీంతో చాలా మంది మేకర్స్ సినిమా నిర్మాణంతో పాటు పబ్లిసిటీని కూడా ప్రత్యేకంగా చూస్తున్నారు. భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ట్రిపుల్ ఆర్ ' ప్రమోషన్స్ కోసం 20 కోట్లకు మించి ఖర్చు చేశారంటే పబ్లిసిటీకి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో స్పష్టమవుతోంది.థియేటర్ రిలీజ్ అయినా.. ఓటీటీ రిలీజ్ అయినా ప్రమోషన్స్ మస్ట్ గా చేస్తున్నారు. కానీ ఓ సినిమా కు మాత్రం ఇవన్నీ పట్టనట్టే వుంది. స్టార్ హీరోయిన్ నటించిన



తమిళ చిత్రం 'సాని కాయిధమ్'. ఇదే చిత్రాన్ని తెలుగులో 'చిన్ని' పేరుతో రిలీజ్ చేస్తున్నారు.క్రేజీ దర్శకుడు సెల్వరాఘవన్ ఈ చిత్రంలో కీర్తి సురేష్ కు సహాయకుడిగా నటించాడు. తన కుటుంబాన్ని పోగొట్టుకున్న ఓ యువతి ఓ వ్యక్తి సహాయంతో 25 మందిని దారుణంగా హత్య చేసి తన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఇదే కాన్సెప్ట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.కీర్తి సురేష్ తొలిసారి డీగ్లామరైజ్డ్ పాత్రలో కనిపించగా సెల్వరాఘవన్ కూడా అదే తరహా పాత్రలో నటించారు. ఈ చిత్రాన్ని తెలుగు తమిళ భాషల్లో మే 6న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయబోతున్నారు.అయితే ఈ చిత్రాన్ని ఎలాంటి హడావిడి లేకుండా అమెజాన్ సంస్థ స్ట్రీమింగ్ చేస్తోంది. గతంలో తమ ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్న చిత్రాలకు భారీ స్థాయిలో హంగామా చేసే ఈ ఓటీటీ దిగ్గజ వర్గాలు కీర్తి సురేష్ సినిమాని మాత్రం సైలెంట్ గా స్ట్రీమింగ్ చేస్తుండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీంతో సినిమా రిలీజ్ అన్న విషయమే చాలా మందికి తెలియడం లేదు.కీర్తి సురేష్ 'మహానటి' తరువాత నుంచి బ్యాక్ టు బ్యాక్ లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ వస్తోంది. అయితే అవేవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కాలేకపోయాయి. పెంగ్విన్ మిస్ ఇండియా గుడ్ లక్ సఖి వంటి చిత్రాలు భారీ ఫ్లాపులుగా నిలిచాయి. గత చిత్రాల ఫలితాలను దృష్టిలో పెట్టుకునే అమెజాన్ ప్రైమ్ కీర్తి సినిమాని సైలెంట్ గా రిలీజ్ చేస్తోందట. పగా ప్రతీకారాల నేపథ్యంలో పక్కా వాస్తవికత ఉట్టిపడేలా తెరకెక్కిన ఈ సినిమా కీర్తి అభిమానుల్ని ఈ సారైనా మెప్పిస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# పిక్ టాక్: కీర్తి సురేష్ తో మా.. మా.. మహేష్ మాస్..!


సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న "సర్కారు వారి పాట" సినిమా మరో రోజుల్లో థియేటర్లో సందడి చేయబోతోంది. పరశురామ్ పెట్లా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టుగానే ఇప్పటి వరకు వదిలిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.సర్కారు వారి రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ దూకుడుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'కళావతి' – 'పెన్నీ' మరియు ా౦ఖ టైటిల్ సాంగ్స్ సోషల్ మీడియా సెన్సేషన్ క్రియేట్ చేశాయి. అలానే ఇటీవల వచ్చిన ట్రైలర్ అనూహ్య స్పందన తెచ్చుకుంది. 32 మిలియన్లకు పైగా వ్యూస్ తో యూట్యూబ్ లో ట్రెండింగ్ లో కొనసాగుతోంది.అయితే సూపర్ ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికి సర్కారు వారి మేకర్స్ తాజాగా సరికొత్త అప్డేట్ తో వచ్చారు. సినిమాలోని 'మా మా మహేషా..' అనే మాస్ సాంగ్ ని రేపు శనివారం మే 6న రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇది ఈ సీజన్ లోనే మాసియెస్ట్ సాంగ్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ కూడా అదే సూచిస్తోంది.ఇందులో మహేష్ బాబు మరియు హీరోయిన్ కీర్తి సురేష్ కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ లో సరికొత్తగా ఉన్నారు. ఇద్దరూ మాస్ స్టెపులతో అదరగొట్టబోతున్నారని సూచిస్తోంది. 'మైండ్ బ్లాక్' కు మించి 'మా మా మహేష్' లో సూపర్ స్టార్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్ తో అలరిస్తారని చిత్ర బృందం చెబుతోంది. ఈ కిక్కాస్ పాట కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.సర్కారు వారి మాస్ పాటకు ఎస్ఎస్ థమన్ మాసియెస్ట్ ట్యూన్




కంపోజ్ చేయగా.. అనంత శ్రీరామ్ దీనికి సాహిత్యం అందించారు. శేఖర్ మాస్టర్ ఈ సాంగ్ కు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. మహేష్ మాస్ స్టెప్పులు ఏ రేంజ్ లో ఉంటాయనేది రేపు తెలుస్తుంది.'సర్కారు వారి పాట' చిత్రాన్ని మే 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో రేపు సాయంత్రం ా౦ఖ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ యూసఫ్ గూడ పోలీస్ గ్రౌండ్ లో దీని కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా ఎవరు హాజరు కానున్నారనేది తెలియాల్సి ఉంది.మైత్రీ మూవీ మేకర్స్ – ఉః ఎంటర్టైన్మెంట్ మరియు 14 రీల్స్ ప్లస్ బ్యానర్స్ పై నవీన్ యెర్నేని – వై. రవిశంకర్ – రామ్ ఆచంట – గోపీచంద్ ఆచంట కలసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

# లీల భుజంపై సుందరం స్లీపింగ్!

నేచురల్ స్టార్ నాని -నజ్రియా ఫహద్ జంటగా 'అంటే సుందరానికీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. యంగ్ మేకర్ వివేక్ ఆత్రేయ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు..ప్రచార చిత్రాలు ఆద్యంతం అలరించాయి. సుందరం పాత్రలో నాని..లీల థామస్ పాత్రలో నజ్రియా పోస్టర్లతోనే బోలెడంత ఫన్ క్రియేట్ అయింది.బ్రాహ్మణ యువకుడు-క్రిస్టిమన్ అమ్మాయి మధ్య సాగే లవ్ స్టోరీని ఆద్యంతం కామెడీ ఎంటర్ టైనర్ గా మలుస్తున్నారు. తాజాగా యూనిట్ మరో కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లోనూ సుందరం-లీల మధ్య రొమాంటిక్ యాంగిల్



ని హైలైట్ చేస్తున్నారు.బస్సు జర్నీలో సుందరం..లీల భుజాలపైల కొంటె పరవశంలో మునిపోయాడు. భుజాలపై నిద్రిస్తున్న సుందరాన్ని లీల చేయి అడ్డు పెట్టి తోస్తున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్ లో జంట మరింత అందంగా కనిపిస్తుంది. నాని స్మార్ట్ లుక్...నజ్రియా గ్లామర్ తెరను మరింత అందంగా మలచడం ఖాయం.అలాగే పోస్టర్ లో 'ఎంత చిత్రం' అంటూ సాగే మరో లిరికల్ సింగిల్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మే 9న 11.7 గంటలకు ఆ పాటని రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన తొలి సింగిల్ 'పంచె కట్టు' పాటకి శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రాబోతున్న పాట శ్రోతల్ని మరింత అలరిస్తుందని టీమ్ ధీమా వ్యక్తం చేస్తుంది.సంగీత దర్శకుడిగా తెలుగు ప్రేక్షకుల్లో ఇప్పటికే వివేక్ సాగర్ తన మార్క్ వేసారు. సుందరం పాటలపై అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మ్యూజిక్ ప్రియుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండానే కంపోజింగ్ ఉందని మేకర్స్ నుంచి ధీమా వ్యక్తం అవుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అన్ని పనులు పూర్తిచేసి జూన్ 10న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు.ఈ చిత్రంలో నదియా..హర్ష వర్ధన్..రాహుల్ రామకృష్ణ..సుహాస్ తదితరులు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: నిఖేత్ బొమ్మి...ఎడిటింగ్ రవితేజ గిరిజాల అందిస్తున్నారు.

# కాన్వే జోరు వెనుక ప్రధాన సూత్రధారి ఎవరంటే?



డెవన్ కాన్వే.. సీజన్ ఆరంభంలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్లో పెద్దగా రాణించలేదు. ఏప్రిల్ మొదటి వారంలో వ్యక్తిగత కారణాల రిత్యా లీగ్ విడిచి బయటకు వెళ్లాడు. తన ప్రియురాలిని పెళ్లి చేసుకొని మళ్లీ ఏప్రిల్ చివరి వారంలో జట్టుతో కలిశాడు. అయితే కాన్వేకు తుదిజట్టులో అవకాశం మాత్రం రాలేదు. సీజన్లో సగం మ్యాచ్లు ముగిసేసరికి సీఎస్కే రెండు విజయాలు, ఐదు ఓటములతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది.కెప్టెన్గా దారుణంగా విఫలమైన జడేజా నాయకత్వ బాధ్యతలను ధోనికి అప్పగించాడు. ఇక్కడి నుంచి సీన్ కాస్త రివర్స్ అయింది. తన మైండ్గేమ్తో కాన్వేకు ఓపెనర్గా అవకాశం ఇచ్చాడు. అంతే వరుసగా మూడు మ్యాచ్ల్లో కాన్వే అర్థసెంచరీలతో మెరిశాడు. ఎస్ఆర్హెచ్తో మ్యాచ్లో 85 నాటౌట్, ఆర్సీబీతో మ్యాచ్లో 56, ఢిల్లీ క్యాపిటల్స్తో మ్యాచ్లో 87 పరుగులు సాధించాడు. వరుసగా మూడు మ్యాచ్ల్లో అర్థసెంచరీ చేసిన మూడో సీఎస్కే బ్యాట్స్మన్గా కాన్వే నిలిచాడు. ప్రస్తుతం సీఎస్కే 11 మ్యాచ్ల్లో నాలుగు విజయాలు.. ఏడు ఓటములతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. తాజాగా కాన్వే తన ప్రదర్శన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ''సీఎస్కే కెప్టెన్ ధోని ఇచ్చిన సలహా బాగా ఉపయోగపడిందని తెలిపాడు. ఢిల్లీతో మ్యాచ్ అనంతరం కాన్వే మాట్లాడాడు. గత రెండు మ్యాచ్ల్లో రుతురాజ్తో మంచి సమన్వయం ఏర్పడింది. మా ఆలోచనను సింపుల్గా ఆచరణలో పెట్టాం. రుతురాజ్, నేను కలిసి మొదట ఇన్నింగ్స్ను నిలకడగా ఆరంభించి ఆ తర్వాత వేగం పెంచాలని భావించాం. అందుకు తగ్గట్లే మా ప్రణాళికలు రచించాం. కెప్టెన్ ధోని, నేను, రుతురాజ్, హస్సీ.. ఈ విషయమై చాలాసేపు చర్చించుకున్నాం.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**